క్లుప్తంగా

పిడతల రంగారెడ్డికి ఘన నివాళి



పిడతల రంగారెడ్డికి నివాళులర్పిస్తున్న సాయికల్పనారెడ్డి

గిద్దలూరు రూరల్: మాజీ ఆర్థిక మంత్రి పిడతల రంగారెడ్డి 32వ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిడతల సాయికల్పనారెడ్డి, ఆమె కుటుంబ సభ్యులు శనివారం పీఆర్ కాలనీ వద్ద పీఆర్ స్మారక మందిరంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు నివాళులర్పిస్తూ పిడతల రంగారెడ్డికి చేసిన సేవలు గుర్తు చేశారు. వివేకానంద విద్యాసంస్థల అధ్యాపకులు, పోలిరెడ్డి, మురళీకృష్ణ, నిర్వాహకులు పాల్గొన్నారు.

పోలీసు కుటుంబ సభ్యులకు భరోసా

గిద్దలూరు రూరల్: పోలీసు కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ పూర్తి భరోసా కల్పిస్తోందని సీఐ పి.దేవప్రభాకర్ అన్నారు. ఎస్పీ మలికా గర్గ్ ఆదేశాల మేరకు స్థానిక పోలీసుస్టేషన్‌లో పోలీసు సిబ్బంది తల్లిదండ్రులకు శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విధి నిర్వహణలో భాగంగా పోలీసు వారు దూర ప్రాంతంలో ఉద్యోగాలు చేస్తుంటారని, వారి తల్లిదండ్రులకు ఎటువంటి సమస్యలు ఉన్నాయో తెలుసుకునేందుకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు. కుటుంబాలను వదిలి సుదూర ప్రాతంలో ఉద్యోగాలు నిర్వహించే వారి తల్లిదండ్రుల పూర్తి రక్షణ బాధ్యత స్థానికంగా ఉండే పోలీసు వ్యవస్థ తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా వారికి వైద్య పరీక్షలు చేశారు. ఎస్ఐలు వి.మహేష్, అజిత, ఇమ్మానియేల్, సిబ్బంది పాల్గొన్నారు.

పాత్రికేయ వృత్తి పవిత్రమైంది



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం టౌన్: పాత్రికేయ వృత్తి పవిత్రమైందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, సబ్ కలెక్టర్ సేతు మాధవన్ అన్నారు. పశ్చిమ ప్రకాశం తొలితరం పాత్రికేయుడు ఓవీ రమణయ్య 106వ జయంతి సందర్భంగా ప్రెస్‌క్లబ్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రాతికేయులు ఉండాలని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ నైతిక విలువలకు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఓవీ రమణయ్య కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన తనయుడు సీనియర్ పాత్రికేయులు ఓఏ మల్లిక్ మాట్లాడుతూ తన తండ్రి ఆశయ సాధనకు కృషి చేస్తున్నానన్నారు. అనంతరం డాక్టర్ మమత ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, సీపీఐ ఏరియా కార్యదర్శి అందె నాసరయ్య, ప్రముఖ కవి డాక్టర్ ఎ.వీరారెడ్డి, ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షుడు రామకృష్ణ, అధ్యక్షుడు మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. సీనియర్ పాత్రికేయులు నూరుద్దీన్‌ను ఓఏ మల్లిక్ ఘనంగా సన్మానించారు.

ఎస్సీ,ఎస్టీలకు సత్వర న్యాయం చేయాలి

● జంకె వెంకటరెడ్డి



జంకెను సన్మానిస్తున్న సభ్యులు

మార్కాపురం టౌన్: ఎస్సీ, ఎస్టీలకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అన్నారు. శనివారం మార్కాపురంలోని ఆయన స్వగృహంలో ఇటీవల ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమితులైన బూదాల గురవయ్య, ఆదిమూలపు అనీల్‌రాజు, నగేష్, అరవింద్ తదితరులు జంకెను కలిసి సన్మానించారు.

వైఎస్సార్ సీపీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

బేస్తవారిపేట: మండలంలోని నేకునాంబాద్‌లో వైఎస్సార్ సీపీ నాయకుడు శీని శ్రీరాములు రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో ఎమ్మెల్యే అన్నా రాంబాబు శనివారం రాత్రి పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అగ్నిప్రమాద బాధితునికి పరామర్శ

దర్శి: ఇటీవల అగ్నిప్రమాదంలో షాపింగ్ మాల్ దగ్ధమైంది. యజమానిని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, మద్దిశెట్టి శ్రీధర్‌లు శనివారం పరామర్శించారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

అర్హత ఉన్న ఏ ఒక్కరూ నష్టపోకూడదు



కంభం: ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా



బేస్తవారిపేట: సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నా



కొనకనమిట్ల: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ



జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ

● గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు

కంభం: అర్హత ఉన్న ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలు అందకుండా నష్టపోకూడదన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టిందని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. స్థానిక కంభం-1 సచివాలయంలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తోందన్నారు. అందులో భాగంగా 11 రకాల సర్టిఫికెట్లను అధికారులు ఉచితంగా అందజేస్తారని చెప్పారు. ఇంకా పరిష్కృతం కాని సమస్యలు ఏవైనా ఉంటే జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. కంభంలో జరిగిన గడపగడప కార్యక్రమంలో భాగంగా వచ్చిన సమస్యలు పరిష్కారించారా లేదా అని వలంటీర్లతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఎంపీపీ తులశమ్మ, జెడ్పీటీసీ జ్యోతి, సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్ వలి, తహసీల్దార్ శైలేంద్రకుమార్, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం పాల్గొన్నారు.

పార్టీకి నష్టం కలిగించే పనులు మానుకోండి

నియోజకవర్గంలో ప్రజలు సంక్షేమ పథకాలు పొందడంతో పాటు అన్ని విధాలా అభివృద్ధి చెందుతుంటే కొందరు పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడటం సమంజసం కాదని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన 14 ఎళ్లలో ఎటువంటి అవినీతికి పాల్పడలేదని, నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అన్నా రాంబాబు నైజం ఏంటో తెలుసన్నారు.

కంభం: మండలంలోని బొల్లుపల్లిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్, వెలిగొండ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ వెంకటసుబ్బయ్య హాజరై లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు కృషి చేయాలన్నారు. ఎంపీపీ ఎం.వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యురాల చెన్ను విజయ, ఎంపీడీఓ జగదీష్, తహసీల్దార్ ఉమారాణి, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: వలంటీర్లు గ్రామస్తుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని సలకలవీడు గ్రామ సచివాలయాన్ని ఆయన ప్రారంభించారు. జగనన్న సురక్ష పథకం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. పిల్లల మంచి భవిష్యత్ కోసం, రాష్ట్రం, పేద, మధ్య తరగతి కుటుంబాల అభివృద్ధి కోసం జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని సీఎం నెరవేర్చినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీఎం దృఢ సంకల్పంతో నిరంతరం కృషిచేస్తున్నారని వివరించారు. పార్టీలు, కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ఇంటి ముంగిటికే తీసుకొస్తుందన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, సర్పంచ్ జిల్లెల్ల మహాలక్ష్మమ్మ, ఎంపీటీసీ చింతా రాణెమ్మ, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా, మండల జేసీఎస్ కన్వీనర్ శర్మ, ఎంపీడీఓ చెన్నకేశవరెడ్డి, పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్షతో ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని కోటగడ్డవీధి, గణేష్‌నగర్, మండలంలోని అంబవరం, గడికోట గ్రామాల్లో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష సమావేశాల్లో ఆయన మాట్లాడారు. జులై 1 నుంచి 30 వతేది వరకు ప్రతి జగనన్న సురక్ష పథకంలో భాగంగా అధికార యంత్రాంగం మొత్తం ప్రజల వద్దకు చేరుకుంటుందన్నారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, ఎంపీపీ కడప లక్ష్మి, తహసీల్దార్ డి.సీతారామయ్య, కమిషనర్ వై.రామకృష్ణయ్య, ఎండీడీఓ హేమలత, వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, ఈఓఆర్డీ చెన్నారావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కోటా నరసింహులు, జెడ్పీటీసీ బుడతా మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

మార్కాపురం: మండలంలోని వేములకోటలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఎంపీడీవో కార్యలయ ఏఓ సరోజినీ దేవీ ప్రారంభించారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు. డిప్యూటీ తహసీల్దార్ పర్వీన్, సర్పంచ్ గుంజ రాజేశ్వరి, ఎంపీటీసీ నంద్యాల వీరయ్య, కార్యదర్శి నారాయణ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మార్కాపురం: అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందనివారికి జగనన్న సురక్ష ద్వారా అందుతాయని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలో మొదటి సారిగా మార్కాపురం మండలం బోడపాడు గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వంలో పథకాల అమలులో ఎటువంటి వివక్ష లేదని, కుల,మత, పార్టీలతో సంబంధం లేకుండా అర్హత ఉంటే చాలని ఆటోమేటిక్‌గా పథకాలు ఆ కుటుంబానికి వస్తాయన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంపీపీ అరుణా చెంచిరెడ్డి, సర్పంచ్ ఎం.రమణారెడ్డి, ప్రత్యేకాధికారి నారాయణరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, చెంచిరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పట్టణ పరిధిలో సబ్ కలెక్టర్ ప్రారంభం

మున్సిపల్ పరిధిలోని 1వ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సబ్‌కలెక్టర్ సేతు మాధవన్ ప్రారంభించారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు. మున్సిపల్ చైర్మన్ కృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, కౌన్సిలర్లు డాక్టర్ కనకదుర్గ, ఏఎంసీ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి రవిచంద్ర, గుంటక వెంకటరెడ్డి, ఇన్‌చార్జి కమిషనర్ సుభానీ, మేనేజర్ వాసన్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందచేశారు.

పుల్లలచెరువు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జగనన్న సురక్ష అనే నూతన పథకానికి నాంది పలికారని ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సచివాలయం-1,2 పరిధిలో ఈవోఆర్డీ బాలునాయక్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ రెంటపల్లి సుబ్బారెడ్డిలు ప్రారంభించారు. ఈవోఆర్డీ బాలునాయక్, డీఎల్‌డీవో సాయికుమార్,తహసీల్దార్ దాసు, ఎంపీడీవో మరియదాసు, డీటీ కిరణ్, ఏవో నిర్మలాదేవి, ఎంపీటీసీ రాములు, ఎంఎల్ఓ వాసు, సచివాలయ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్ జానకీ రఘు, సొసైటీ మాజీ డైరెక్టర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పెద్దారవీడు: ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని ఎంపీడీఓ ఎం.నాసర్‌రెడ్డి, తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలో తోకపల్లి, తంగిరాలపల్లె గ్రామ సచివాలయల్లో సర్పంచ్‌లు జిల్లెల మల్లేశ్వరి, తోకల నాగమల్లేశ్వరి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ రాజేష్, వైఎస్సార్ సీపీ నాయకులు తోకల అవులయ్య, వీఆర్వోలు, పీఎస్ పాల్గొన్నారు.

పొదిలి రూరల్: అర్హత ఉన్న వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి అవి అందేలా చేయడమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని మండల ప్రత్యేకాధికారులు ఉదయ్‌కుమార్, నాగేశ్వరరావు అన్నారు. శనివారం పొదిలి మండలం పాములపాడు, కంభాలపాడు సచివాలయాల్లో జరిగిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ప్రజలకు వివిధ రకాల సర్టిఫికెట్లు అందజేశారు. తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీకృష్ణ, నగర పంచాయతీ కమిషనర్ డానియల్ జోసఫ్, సర్పంచ్ పేరం చంద్రమ్మ, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ వ్యవసాయ సలహా మండలి సభ్యులు కె.సుబ్బారావు, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షుడు కొత్తపులి బ్రహ్మారెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు గొలమారి చెన్నారెడ్డి, పేరం సుభాష్ చంద్రబోస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కె.నరసింహారావు, పేరం కోదండరామిరెడ్డి, నారాయణరెడ్డి, జగన్ పాల్గొన్నారు.

కొనకనమిట్ల: ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సంక్షేమ పథకాలు అందని వారు ఉండకూడదనే ఆశయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం కొనకనమిట్ల, నాగరాజుకుంటలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పథకం అమలుపై అధికారులు, గ్రామాల్లో గృహసారథులు, వలంటీర్లు, నాయకులు ఇంటింటికీ తిరిగి పథకం అమలును ప్రజలకు వివరించి అర్హులైన వారికి వివరించి వారి సమస్యలు నమోదు చేయాలన్నారు. ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, తహసీల్దార్ ప్రసాద్, ఈఓపీఆర్డి జనార్దన్, ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, ఎంపీటీసీలు కల్లం



ధ్రువీకరణపత్రాలు అందజేస్తున్న సబ్ కలెక్టర్ సేతు మాధవన్



పెద్దారవీడు: తంగిరాలపల్లిలో సర్టిఫికెట్స్ ఇస్తున్న తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి

సుబ్బమ్మ దిబ్బారెడ్డి, కామసాని భారతి, శేషిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ పి.కొండారెడ్డి పాల్గొన్నారు.

తర్లుపాడు: పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం జగనన్నే ఆంధ్రరాష్ట్ర ప్రజలకు సురక్ష అని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కేతగుడిపి సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ పెద్ద మస్తాన్, ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ కె.సుజాత, తహసీల్దార్ అబ్దుల్ హమీద్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, పార్టీ కన్వీనర్ మురారి, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు రమణారెడ్డి, షాజహాన్ రసూల్, నవ్య, వెంకటరెడ్డితో పాటు నాయకులు భాస్కర్‌రెడ్డి, మల్లారెడ్డి, ఇంద్ర, కోటిరెడ్డి పాల్గొన్నారు. తాడివారిపల్లిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ జాన్ రత్నం, ఎంపీడీవొ నరసింహులు, ఎంపీపీ భూలక్ష్మి, వైస్ ఎంపీపీ కందుల సుజాతలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వివిధ సర్టిఫికెట్ల కోసం 175 అర్జీలు స్వీకరించారు.

త్రిపురాంతకం: జగనన్న సురక్ష పథకం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేందుకు ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కేశినేనిపల్లిలో జగనన్న సురక్ష పథకం ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికే నెరవేర్చారని, ఇంక పథకాలు అందని వారికి జగనన్న సురక్ష పథకం ద్వార లబ్ధి చేకూరుతుందన్నారు. సర్పంచ్ వెంకటనారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చెన్నయ్య, డీఎల్‌డీఓ సాయికుమార్, తహసీల్దార్ వి.కిరణ్, ఈఓపీఆర్‌డీ మురళి, ఎంఎల్ఓ మల్లారెడ్డి పాల్గొన్నారు. మండలంలోని మిరియంపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. సురక్ష ద్వారా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీడీఓ సాంబశివరావు, సర్పంచ్ రావెళ్ల సుధాకర్, ఎంపీటీసీ సుబ్బారావు, ఆర్ఐ ముకుంద హరి పాల్గొన్నారు.



పుల్లలచెరువులో..



యర్రగొండపాలెంలో..



పొదిలి రూరల్: పాములపాడులో..

యర్రగొండపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్షలో మండలంలోని రెండు సచివాలయాల్లో 192 సమస్యలకు పరిష్కారం లభించింది. శనివారం మండలంలోని మిల్లంపల్లి, కొళికుంట తండాల్లోని సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో డీఎల్‌డీవో సాయికుమార్, డీటీ విజయభాస్కర్, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పర్తి చిన్నఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, సర్పంచ్‌లు మునలారెడ్డి జయమ్మ, మంత్రూనాయక్ పాల్గొన్నారు.

రాచర్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పథకంతో పెండింగ్‌లో ఉన్న సమస్యలు అన్ని పరిష్కారమవుతాయని ఎంపీడీవో కే.కవితా చౌదరి అన్నారు. మండలంలోని సోమిదేవిపల్లె, ఆరవీటి కోట గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు అగిడి తెనుకుని అక్కడ పరిష్కారించేలా చర్యలు చేపట్టారు. సోమిదేవిపల్లె, ఆకవీడు సర్పంచ్‌లు రేగలగడ్డ రమాదేవి, తలపాటి దేవదానం, ఎంపీటీసీలు రవి, విమాలదేవి, రాచర్ల మండల జేసీఎస్ కన్వీనర్ బి.నాగిరెడ్డి, తహసీల్దార్ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

కొమరోలు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని ఎంపీపీ కామూరి అమూల్య తెలిపారు. మండలంలోని దద్దవాడ, తాటిచెర్ల గ్రామ సచివాలయాల్లో ఎంపీపీ కామూరి అమూల్య, జెడ్పీటీసీ సౌరె వెంకటనాయుడు శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీపీ అమూల్య మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల ప్రభుత్వ సేవలను ప్రతి కుటుంబం పొందవచ్చని తెలిపారు. వైస్ ఎంపీపీ మౌలాలీ, ఎంపీటీసీలు శ్రీనివాసరెడ్డి, తిరుమలరాజు, సర్పంచ్ రంగమ్మ, బాదం వేణుగోపాల్, అలెగ్జాండర్ పాల్గొన్నారు.

ప్రతి సమస్య పరిష్కరించడమే జగనన్న లక్ష్యం



దర్శిలో పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్



కల్వర్టును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్



తాళ్లూరులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న డీపీవో, ప్రజాప్రతినిధులు

● జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: రాష్ట్రంలో ప్రతి సమస్యను పరిష్కరించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం అని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పేర్కొన్నారు. పట్టణంలోని ఒకటో సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. 11 రకాల ఉచిత సేవలను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ ఆధార్‌లింక్, రేషన్‌కార్డ్ వంటి వాటిలో పలు లోపాలతో రావాల్సిన పథకాలు రానివారికి వాటిని సవరణ చేసి ఉచితంగా అందించడమే జగనన్న సురక్ష లక్ష్యం అని అన్నారు. పథకాలకు అర్హులైనప్పటికీ సాంకేతిక లోపాల వల్ల పథకాలు వర్తించని వారి వివరాలు వలంటీర్లు, గృహసారథులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల మొత్తం ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు.

నూతన గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మండలంలోని జముకుల దిన్నె సర్పంచ్ మర్రి సత్యనారాయణ నూతనంగా నిర్మించిన గృహాన్ని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ శనివారం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. సత్యనారాయణ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దర్శి నుంచి జముకుల దిన్నెకు భారీ ర్యాలీ నిర్వహించారు. జముకుల దిన్నెలో రూ.5 లక్షల నిధులతో నిర్మించిన కల్వర్టు, రూ.3 లక్షలతో సైడ్ కాలువ, రూ.5 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభించారు.

కార్యక్రమాల్లో మద్దిశెట్టి శ్రీధర్, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి,నగరపంచాయతీ కమీషనర్ మహేశ్వరరావు, సచివాలయాల కన్వీనర్ కోటిరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, డీఈ రఫి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, కౌన్సిలర్‌లు తాళ్లూరి బాబురావు, వీసీరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, ఎంపీటీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, సర్పంచ్ అంకాల శ్రీను, వైఎస్సార్ సీపీ నాయకులు కరిపిరెడ్డి సుబ్బారెడ్డి, బ్రహ్మయ్య, నారాయణ రెడ్డి, కోరెసుబ్బారావు, పుట్ట రవి, మిల్లర్ బుజ్జి పాల్గొన్నారు.

దర్శి: ప్రజల వద్దకే పాలన అందించాలనే ముఖ్య ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని వెంకటాచలం పల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ శనివారం హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాఅచ్చయ్య, సచివాలయాల మండల కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, సర్పంచ్ అంకాల శ్రీను, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఈఓఆర్డీ శోభన్‌బాబు, మండల ప్రత్యేకాధికారి రవికుమార్ పాల్గొన్నారు.

ముండ్లమూరు (తాళ్లూరు): జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులకు సేవలు సత్వరమే అందుతాయని దర్శి నియోజకవర్గ ప్రత్యేకాధికారి, జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారాయణరెడ్డి అన్నారు. తాళ్లూరు సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష పథకం గ్రామ సభలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకారెడ్డి, వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, ఈఓఆర్డీ కేజీఎస్ రాజు, డీటీ ఇమ్మానుయేలు, సర్పంచ్ చార్లెస్ సర్జన్, ఏఓ ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరు: రాష్ట్ర ప్రభుత్వం సచివాలయల ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నందున ప్రజలు ఆయా సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి ఏపీఎంఐపీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పివి.రమణ అన్నారు. మండలంలోని పులిపాడు సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష పథకంలో భాగంగా ప్రజలకు ఆన్‌లైన్ సేవలను అందజేశారు. అనంతరం అర్హులకు కులం 119, ఆదాయం 107, వివాహం 1, ఫ్యామిలీ మెంబర్ 3, రైస్ కార్డులు 8, ఆధార్ మార్పులు 38 మందికి ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. 303 మంది కి వివిధ రకాల సేవలను అందజేశారు. పోలవరంలో జగనన్న సురక్ష పథకం సేవలను అందజేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మేడికొండ జయంతి, సర్పంచ్ ముక్కమళ్ల శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ నయీం అహ్మద్, ఎంపీడీవో కుసుమకుమారి, డీటీ పుల్లారెడ్డి, ఈఓఆర్డీ రాజశేఖరరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ సుబ్బారావు పాల్గొన్నారు.

కురిచేడు: జగనన్న సురక్ష కార్యక్రమం బృహత్తరమైందని జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా స్థానిక సచివాలయంలో తహసీల్దార్ జ్వాలా నరసింహారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కురిచేడు సచివాలయంలో 607 దరఖాస్తులు వచ్చాయని, వాటిల్లో 379 కి సమస్యలు పరిష్కరించినట్లు తహసీల్దార్ జ్వాలా నర్సింహం తెలిపారు. బోధనంపాడు సచివాలయంలో 435 దరఖాస్తులు రాగా వాటిల్లో 227 పరిష్కరించినట్లు ఈఓపీఆర్డీ ఆర్‌వీ ఎస్ ప్రసాదరావు తెలిపారు. అనంతరం సర్టిఫికెట్లు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ఆవుల వెంకటరెడ్డి, కొలూరి నర్సింహ, జేసీఎస్ కన్వీనరు మేరువ సుబ్బారెడ్డి, బత్తుల చిన సుబ్బయ్య, వేమా ఆంజనేయులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అన్ని వర్గాలకు మేలు

దొనకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పథకంతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి కొనియాడారు. మండలంలోని వద్దిపాడు, రుద్రసముద్రం గ్రామాల్లో జగనన్న సురక్ష పథకాన్ని శనివారం ప్రారంభించారు. ముందుగా వలంటీర్లతో దరఖాస్తు చేసుకున్న పలు సర్టిఫికెట్లను తహసీల్దార్ యం.సువర్ణ లబ్ధిదారులకు అందజేశారు. వద్దిపాడు, సంగాపురం సర్పంచ్‌లు నూనె సరోజా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కురిచేడు సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి



పులిపాడులో ప్రజలకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న మండల ప్రత్యేకాధికారి పీవీ రమణ, ప్రజాప్రతినిధులు



మాట్లాడుతున్న దొనకొండ ఎంపీపీ ఉషామురళి